# భోజనం



దీపావళి కథలపోటీలో
బహుమతి పొందిన కథ



అది కూరగాయల మార్కెట్టు. సుబ్బారావు సైకిల్ దిగి సంచి పుచ్చుకొని ఒక దుకాణం దగ్గర కూరగాయలను చూస్తూ నిలబడ్డాడు.

వంకాయలు, బీరకాయలు, చిక్కుడు, గోరుచిక్కుడు, కారెట్, బెండకాయలు, బంగాళదుంపలు, క్యాబేజీ... కళ్లకు విందుగా, రంగు రంగుల దృశ్యంగా కనిపించాయి. కొన్ని కూరగాయలు బేరమాడి తీసుకున్నాడు. అతనికి క్యాబేజీ మీద మనసుంది. దాని ఖరీదు ఎక్కువని తెలిసి వూరుకున్నాడు. కానీ మనసు ఆగక ధర అడిగాడు.

'కిలో రెండున్నర బాబూ!' అంది కూరగాయలమ్మి.

'అబ్బో, ఒక కిలో కొంటే ఒకపూట కొస్తుంది. అంతంత మాత్రంగా (ఇంట్లో జనాభా అంతంత మాత్రమా మరి? — తల్లీ, తండ్రీ, ముగ్గురు చెల్లెళ్ళు; ఇక పెళ్ళాం, ఇద్దరు పిల్లలు). ఒకవేళ కొన్నా అందరూ తృప్తిగా తినడానికి వీలుండదు, వద్దులే అనుకున్నాడు. కూరగాయల సంచీ సైకిల్‌కి తగిలించి సైకిల్‌స్టాండ్ తీసాడు.

'రెండుంపావలా చేసిస్తా, తీసుకెళ్లు బాబూ!' అంది కూరగాయలమ్మి.

మళ్ళీ సైకిల్‌కి స్టాండ్ వేశాడు దృఢ నిశ్చయంతో. క్యాబేజీ కొని సంచిలో వేసుకొని, సైకిల్‌మీద ఇంటికి చేరాడు. అప్పటికి ఆరుదాటి చీకటి పడుతోంది.

**రూ. 600 లు**
**బహుమతి పొందిన కథ**

'బాగా ఆకలిగా వుంది, తినడానికేమయినా టిఫిన్ వుందా?' భార్య సీతను అడిగాడు.

'రోజూ చేస్తున్నానా, ఇవాళ చేయడానికి. మీరెలాగూ ఏడుగంటలక్కాని ఇంటికి చేరుకోరు. ఎప్పుడైనా టిఫిన్ చేసినా, మీరొస్తారని ఎలా వూహించను? ఇంట్లో కూరగాయలు లేవని, ఇవాళ పొద్దుట మీతో దెబ్బలాడాను గాబట్టి, తెచ్చారు, ఇంటికి త్వరగా వచ్చారు.' అంది.

'సరే, ఈ పూటకి క్యాబేజీ వండు, త్వరగా' చొక్కా తీస్తూ అన్నాడు.

'వంటయింది, ఇంకా ఈ కూర చెయ్యడమెందుకు?'

'కూరగాయలు లేవన్నావు? ఈ సాయంత్రం కూరగాయలు తెస్తేనేగాని వంట మొదలెట్టనన్నావు?'

'కూరగాయల కోసం నేను రోజూ బయటికెళ్లి తేవడానికి విసుగేసి మీతో అలా అన్నాను. నేనే కొన్ని కూరలు కొని తెచ్చాను లెండి.'

సుబ్బారావు మౌనంగా వున్నాడు.

'అప్పుడే మౌనం పాటించారు? అది కాదండీ, ఇంట్లో పనులే చూసుకోనా, బయటికెళ్లి కూరగాయలే తెచ్చుకోనా?'

సుబ్బారావు అలిగాడేమోనని సీత అతని దగ్గరికెళ్ళి సంజాయిషీగా అన్నది.

(సుబ్బారావు ముగ్గురు చెల్లెళ్ళు ఇంట్లో పనులు ఎక్కువగా ముట్టుకోరు. వాళ్ళు చదువుకోవాలి, అంతే! అది సుబ్బారావు జారీచేసిన ఆజ్ఞ)

'సరే, ఈ పూటకి ఏం కూర?' అడిగాడు.

'దొండకాయ'

'అబ్బ! అది తప్ప వేరే ఏం దొరకదా?' నిరసంగా అన్నాడు.

---


దీని తెలుపుచేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి:

# సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు




ప్రతిసారీ క్రమం తప్పకుండా సూపర్ రిన్ వాడి మీ బట్టలు మరింత తెల్లగా ఎలా అవుతాయో చూడండి. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే ఎంతో తెల్లగా ఉతుకుతుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో ఉంది ఉత్తమమైన తెలుపుచేసే శక్తి. దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి.




## మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే మరింత తెలుపు చేసే శక్తి

హిందూస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పాదన.

లింటాస్—RIN. 34-203 TL (RR)

'ఏం చెయ్యమంటారు ? ఎప్పుడూ ఒకటే రకం కూరలు'

'ఇంట్లో ఎవరూ లేకుండా పోయారే?'

'పిల్లలు ఆడుకుంటున్నారల్లే వుంది. అత్తయ్యా, మామయ్యగారు డాక్టర్ దగ్గరికెళ్ళారు. ఇక మీ చెల్లాయిలు పక్కింట్లో కారప్పు ఆడ్డానికి వెళ్ళినట్టున్నారు.'

సుబ్బారావుకి చిరాకేసింది. 'చదువుకోకుండా ఆటలేమిటి? పరీక్షల్లో మార్కులు తక్కువొస్తాయి. బొత్తిగా చదువు మీద శ్రద్ధలేదు వెళ్ళి నేను రమ్మన్నానని పిలువ్!' అన్నాడు విసురుగా.

సీతకి అతని కోపం అలవాటే. వున్నట్టుండి మనిషి మారిపోయి, కోపంగా అరుస్తాడని తెలుసు. అందుకే మౌనంగా ఆడపడుచులను పిలవడాని కెళ్ళింది.

దొండకాయ కూర మనసులో కొచ్చి చికాకుగా వుందతనికి. చెల్లెళ్ళు ఇంట్లోకి రాగానే వాళ్ళమీద అరిచాడు. వాళ్ళకీ ఇతని కోపం అలవాటే. మారు మాట్లాడకుండా పుస్తకాలు తెరిచారు.

భోజనాలయ్యాయి వంటగదిపని పూర్తి చేసి సుబ్బారావుని చేరింది సీత. అప్పటికి సుబ్బారావు మామూలైపోయ్యాడు.

'రేపు క్యాబేజి వండుతావా?' పక్క గదిలో వున్న వాళ్ళకు వినపడకుండా అడిగాడు సుబ్బారావు 'వూఁ' అంటూ ముడుచుకొని పడుకుంది సీత. మాపిల్లలిద్దర్నీ సరిగా పడుకోబెట్టి, దుప్పటి కప్పి, తనూ పడుకున్నాడు సుబ్బారావు.

*   *   *

తెల్లవారింది. హడావుడి మొదలయింది ఇంట్లో. సీత వంట ప్రయత్నంలో వుంది. పెద్దవాడు స్కూలుకి తయారవుతున్నాడు. చిన్నవాడు గదిలో గెంతు లేస్తున్నాడు.

సుబ్బారావు గడ్డం గీసుకొని స్నానాని కెళ్ళాడు. త్వరగా భోజనానికి కూర్చుందామని అతని ప్రయత్నం.

అతను స్నానం ముగించి గదిలోకి రాగానే ఓ కుర్రాడు పరుగెత్తుకుంటూ గదిలో జొరబడ్డాడు. 'ఏమండీ! మా అన్నయ్యకు ఫిట్స్‌లా వచ్చి పడిపోయాడు. మీరు త్వరగా రండి!' అన్నాడు.

సుబ్బారావు చేతికందిన బట్ట లేసుకొని బయలుదేరాడు. ఫిట్ వచ్చి పడిపోయింది అతని కొలీగ్. అతన్ని ఆస్పత్రికి తీసుకెళ్ళి పరిస్థితులు స్థిమితపడేసరికి పన్నెండయింది. గబగబా యింటికి తిరిగొచ్చాడు. 'త్వరగా అన్నం పెట్టు. ఆఫీసు కెళ్ళాలి' అన్నాడు.

భోజనం వడ్డించింది. అన్నం, కూరా బాగా చల్లారిపోయాయి. హడావుడిగా తింటున్నాడు సుబ్బారావు. 'కూర ఇంకా లేదా?' అడిగాడు. అతనికి వడ్డించిన క్యాబేజీ చాలలేదు.

'ఇంకలేదు. అందరి భోజనాలయ్యాయి. ఇంకా ఏం వుంటుంది?' అంది.

'మరి నీకు?'

'పచ్చడి!'

*   *   *

సుబ్బారావు గవర్నమెంటులో సీనియర్ గుమస్తా. నిజాయితీపరుడు. నిక్కచ్చి మనిషి. అతనికి ఏడొందలొస్తాయి. అయినా చాలదు— ఇంట్లో జనాభా మూలంగా. సొంత యిల్లు గావడంచేత కొంతవరకు నయం. లేకపోతే నానా యిబ్బంది పడేవాడు. ఇంట్లో చాలా కాలంగా అతడు తృప్తిగా భోంచేసి ఎరుగడు. ఏది వండించుకుని తిందామనుకున్నా అతనికి కుదరదు. డబ్బు చాలక పోవడం ముఖ్య కారణం. తన ఒక్కడి తిండి తృప్తికోసం బోల్డు డబ్బు ఖర్చు చెయ్యడ మెందుకు అనవసరంగా అని తలపోస్తాడు. తండ్రి విషయంలో అతనికి ఈమధ్య అసంతృప్తి పెరిగిపోయింది. ఇంట్లో వీలుపడదు గాబట్టి, ఓ పూట హోటల్లో తృప్తిగా తిందామన్న తలంపు కలిగింది. జీతాలు తీసుకున్న రోజున ఖరీదైన హోటలుకు బయలుదేరాడు. దారిలో సీత జ్ఞాపకం వచ్చింది. పెళ్ళి కొత్తలో హుషారుగా తిరిగేవారు హోటళ్ళకూ సినిమాలకు. పెళ్ళిరోజు వస్తే పండుగ చేసుకొనేవారు. ఇంట్లో వుండకుండా తిరిగ్గా హోటల్లో భోంచేసేవారు. కాని సుబ్బారావుకి ఇద్దరు పిల్లలు కలిగాక, అతనికి ఈవూరు ట్రాన్స్‌ఫరయ్యాక, అతని తండ్రి రిటైరయ్యాక, పెళ్ళికి ఎదుగుతున్న చెల్లెళ్ళు వున్నారన్న వూహ వచ్చాక, వాళిద్దరూ ఇక అన్ని సంతోషాలకు అనకట్ట కట్టేసుకున్నారు.

'నేనొక్కణ్ణే వెళితే సరదా వుండదు. సీతను కూడా తీసుకొస్తే?' ఒక్కసారి అనుకున్నాడు. వెనక్కి తిరిగాడు వెంటనే. ఇంటికి దారి తీసాడు. దారి మధ్యలో మళ్ళీ అతనికి ఎన్నో ఆలోచనలు. 'సీతా, తనూ ఇంటినుండి రిక్షాలో బయలుదేరి ఆ ఖరీదైన హోటల్లో భోంచేసి, మళ్ళా రిక్షాలో ఇంటికి చేరుకునేసరికి అథమం పది పన్నెండు రూపాయలవుతుంది. తనూ, సీతా కాసేపు హోటల్లో కూర్చుని భోంచేసి వచ్చినందుకు పదిరూపాయలే అవుతుందనుకుందాం. ఆ పదిరూపాయలతో నాలుగు రోజులకు సరిపడే కూరగాయలొస్తాయి. అయినా ఇంట్లో తల్లీ, తండ్రీ, చెల్లెళ్ళూ వుండగా, తామిద్దరమే బయటికెళితే అంత బాగుండదు కూడా' అనుకున్నాడు. దారిలో పిల్లలకు మాత్రం రెండు బిస్కెట్ పాకెట్లు కొని ఇంటికి చేరాడు.



సుబ్బారావు సెక్షనుకి సూర్యారావు వొచ్చాడు. 'ఏరోయ్! ఎప్పుడొచ్చావ్! ఆఫీసు పని మీదా?' అడిగాడు సుబ్బారావు.

'అవునోయ్! రెండు ఫైళ్ళు తీసుకొని రావల్సివచ్చింది' అన్నాడు సూర్యారావు.

బ్రహ్మచారులుగా వున్నప్పుడు, ఇద్దరూ మంచి మిత్రులు. అప్పుడు సూర్యారావు ఎక్కువగా ఖర్చుపెట్టేవాడు, సినిమాలకు, షికార్లకు. సుబ్బారావుని ఎక్కువ ఖర్చు పెట్టనిచ్చేవాడు కాడు. చాలా దర్జాగా వుండేవాడు ఎప్పుడూ.

ఇద్దరూ కాసేపు మాట్లాడుకున్నారు— తమ తమ పిల్లల గురించీ, సంసారాల గురించీ.

'సరే, మళ్ళీ వస్తాన్రా, పని చూసుకోని' అంటూ వెళ్ళిపోయాడు సూర్యారావు.

సుబ్బారావు మళ్ళీ పనిలో మునిగిపోయాడు. తొందరగా పని ముగించుకొని ఇంటికెళ్ళి భోంచెయ్యాలి అనుకుంటున్నాడు. అర్జంటు పనివుండడంవల్ల పొద్దుటే ఆఫీసుకొచ్చాడు భోంచెయ్యకుండా. మధ్యాహ్నం వస్తానని ఇంట్లో చెప్పాడు.

లంచ్ వేళకి సూర్యారావు తిరిగొచ్చాడు. సుబ్బారావు అప్పుడే లేచి ఇంటికెళదామను కుంటున్నాడు. అతని వాలకంచూసి సూర్యారావు అడిగాడు 'ఎక్కడికీ, లంచ్‌కా? నువ్వు ఇంటి నుండి మజ్జిగన్నం తెచ్చు కుంటావు గదా?'

'పొద్దుట భోంచేసి రాలేదు. ఇప్పుడు వెళ్ళాలి!' అన్నాడు సుబ్బారావు.

'నేనూ భోంచెయ్యాలి. ఇప్పుడు అంత దూరం సైకిల్ తొక్కుకుంటూ ఏం వెళతావు? హోటల్లో భోంచేద్దాం పద!' అన్నాడు సూర్యారావు.

సుబ్బారావు జేబులో రెండు రూపాయిలు మాత్రమే వున్నాయి. కాస్త తటపటాయించాడు. హోటల్లో సూర్యారావే డబ్బిస్తాడని అతనికి తెలుసు. కానీ ఎందుకైనా మంచిదని మరో కొలీగ్ దగ్గర సూర్యారావు చూడకుండా, పది రూపాయలు అప్పు తీసుకొని బయలు దేరాడు.

సుబ్బారావుకి చాలా ఆనందంగా వుంది ఇప్పుడు. చాలాకాలం... చాలాకాలం తర్వాత హోటల్లో భోం చెయ్యబోతున్నందుకు. తృప్తిగా తినొచ్చు అనుకున్నాడు.

భోజనం టిక్కెట్లు కొనడానికి సూర్యా

# భోజనం

రావు పర్సు తెరిచాడు. సుబ్బారావు పూరితే వారించాడు, 'నేకొంటాగా!'

'నువ్వెందుకు? నేకొంటాలే!' అన్నాడు సూర్యారావు, సుబ్బారావు పది రూపాయల నోటు చేతిని పక్కకి నెట్టేస్తూ.

'భలేవాడివి. నువు నా గెస్టు— ఊర్నుంచి వొచ్చావు గదా' సన్నగా నవ్వుతూ తనచేతిని మెల్లగా వెనక్కి తీసుకుంటూ అన్నాడు. 'గెస్టు లేదు, గిస్టు లేదు!' అంటూ ఇంతకి ముందు రెండు మూడుసార్లు సూర్యారావే టిక్కెట్లు కొన్నాడు. కానీ ఈసారి మాత్రం వూరుకొని సరే, అలాగే కానీయ్! అన్నాడు. సుబ్బారావుకు చిన్న 'షాక్' తగిలినట్టయింది. ఏడు రూపాయలకు రెండు భోజనం టిక్కెట్లు కొన్నాడు. డైనింగ్ హాల్లో ఇద్దరూ కూర్చున్నారు.

సర్వరు ముందు సూర్యారావుకి అన్నం వడ్డించాడు. అతనికి వడ్డించేసరికి సుబ్బారావుకి మిగలలేదు. సర్వర్ అన్నం తేవడానికి లోపలికెళ్ళాడు. సుబ్బారావు కించిత్ సంతోషపడ్డాడు— తనకి అడుగు బొడుగు కాకుండా, ప్రత్యేకంగా అన్నం తేవడానికి సర్వర్ లోపలికెళ్ళినందుకు.

అయిదు నిముషాల తర్వాత అన్నం పళ్ళెంతో వచ్చాడు సర్వర్. వేడివేడి అన్నం విస్తట్లో వడ్డించాడు. అన్నం ముద్ద ముద్దగా, జావగా వుంది. సుబ్బారావుకి నిజంగా కడుపు మండిపోయింది. 'ఏమిటీ అన్నం?' గట్టిగా అడిగాడు.




"కాస్త మెత్తబడి నట్టుంది సార్! మళ్ళీ తెస్తాను, ఓ పావుగంట ఆగండి' అంటూ లోపలికెళ్ళిపోయాడు సర్వర్.

"తినవోయ్! కాస్త చల్లారితే అదే బావుంటుంది" అప్పటివరకూ, ముద్ద నోట్లో పెట్టుకోకుండా సుబ్బారావు కోసం వేచివున్న సూర్యారావు అన్నాడు.

* * *

'సార్! ఇవాళ హోటల్ ద్వారకలో డిన్నర్ ఇస్తున్నాను. మీరు తప్పకుండా రావాలి' అన్నాడు కొత్తగా పెళ్ళి చేసుకున్న స్టెనోగ్రాఫర్, సుబ్బారావుతో.

డిన్నర్ అనగానే సుబ్బారావు మనసు ఆనందపడ్డది. 'ఎందుకోయ్ అంత ఖర్చు, టీపార్టీ ఇస్తే పోయేదిగా!' అన్నాడు — ఆఫీసులో అందరికీ డిన్నరిస్తే ఎంత ఖర్చు అవుతుందో ఆలోచిస్తూ.

"అందరూ డిన్నరివ్వాలని పట్టుబట్టారండీ! సరే అన్నాను".

సుబ్బారావుకి హుషారుగా వుంది. చకచకా పని ముగించాడు. సాయంత్రం ఏడు గంటలకు హోటల్‌కు చేరుకోడానికి ఆఫీసులో అందరూ నిర్ణయించుకున్నారు. ఇంటికెళ్ళి మళ్ళీ హోటల్‌కి చేరుకోడం చాలా ప్రయాసతో కూడుకున్నది, అనుకుంటూ ఆఫీసు లోనే మొహం కడుక్కొని తయారయ్యాడు. అందరూ తలోక విధంగా బయలుదేరారు హోటల్‌కి. సుబ్బారావు తన సైకిల్ తీసాడు. అతని కొలీగ్ ఆనందరావు తన స్కూటర్ని బయటకు తీస్తూ అన్నాడు 'సైకిల్ ఇక్కడే వుంచరాదా, ఇద్దరం స్కూటర్‌మీద పోదాం. వచ్చేటప్పుడు తీసుకుందువుగాని నీ సైకిల్.'

ఇది చాలా బాగుంది! అనుకున్నాడు. సైకిల్ ఆఫీసులోనే వదిలి ఆనందరావు వెనక స్కూటర్ మీద కూర్చున్నాడు. అప్పుడు ఆరున్నర దాటింది.

స్కూటర్ స్పీడుగా పోతోంది. అప్పటికే ఆకాశంలోని మబ్బులు నల్లగా మారి చినుకులు పడడం మొదలయ్యాయి. రెండు నిముషాలకు పెద్ద వానగా మారింది. రోడ్డంతా బాగా తడిసి జారుతోంది. ట్రాఫిక్ హడావుడిలో ఏమయిందో ఇద్దరికీ తెలియదుగానీ, స్కూటర్ మాత్రం పక్కకి ఒరిగింది. ఇద్దరూ నేలను తాకారు. బట్టలు బాగా పాడయ్యాయి.

డా. సి.వి.కె. రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్



వైద్య విద్వాన్— వైద్యాచార్య
శాస్త్ర ప్రయోగం నరముల బల
హీనత, అంగము చిన్నదగుట,
శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము
సుఖరోగములకు, మానసిక
వ్యాధులకు శాస్త్రీయ చికిత్స,
పోస్టు ద్వారాకూడా చికిత్సగలదు.

రావూస్ క్లినిక్,
ఎం.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.



## స్వయం ఉపాధి

ఫొటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగు పనులను పోస్టుద్వారా నేర్చుకొని సులభముగా పనిచేసి సంపాదించవచ్చును. అన్ని రహస్యములు ఇంగ్లీషు, హిందీ మరియు తమిళ భాషలలో నేర్పబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి :

**KALAIMATHI NILAYAM**
**Nanjai Thalaiyur - 639204**
**TAMILNADU**



# అమృతాంజన్
## లిమిటెడ్‌వారి
# విశిష్ఠమైన
# ఆముదము

శుద్ధిచేసినది.
వాసనలేనిది.




మూడు సైజులలో లభిస్తాయి:
50 మిలి
100 మిలి
200 మిలి

**అమృతాంజన్ ఆముదము**

OBM 3270 A TG


# భోజనం

'సారీ!... సుబ్బారావ్' అన్నాడు ఆనందరావు. వాళ్ళిద్దరూ డిన్నర్‌కి వెళ్లలేను.

* * *

సుబ్బారావు ఆఫీసర్‌గారు కొత్త ఇల్లు కట్టుకున్నారు. గృహప్రవేశ సందర్భంగా సెక్షన్లో అందర్నీ భోజనానికి ఇంటికి పిల్చాడు.

సుబ్బారావుని మరెవరైనా ఆహ్వానిస్తే 'నాకు కాస్త పని వుంది, ఏమీ అనుకోకు (నాకు తినే ప్రాప్తంలేదు నాయనా, ఇలాంటి భోజనాలెన్నో దొరక్కుండా పోయినయ్) అని వుండేవాడు. కానీ ఆఫీసర్ అధికారంతో కూడిన ఆహ్వానం గాబట్టి వెళ్ళక తప్పదు అనుకున్నాడు. తనకి వెళ్ళడానికి యిష్టమే, కానీ ఏదీ, అడ్డు పడకుండా వుండాలికదా' అనుకున్నాడు.

రాత్రి ఏడు గంటలకి భోజనం అయితే, అందరూ ఆరు గంటలకే బయలుదేరారు. వాళ్ళతోపాటు సుబ్బారావు కూడా సైకిల్ వేసుకొని బయలు దేరాడు.

సైకిల్ మధ్యలో గాలి పోతుందేమో, పంక్చరవుతుందేమో– అనుకున్నాడు. కానీ, ఏ అడ్డంకీ లేకుండా ఆరున్నరకి ఆఫీసర్ కొత్త యింటికి చేరుకున్నాడు సుబ్బారావు. అప్పుడతనికి చాలా సంతోష మేసింది. ఇన్నాళ్ళకి తాను స్థిమితంగ కూర్చుని భోం చెయ్యబోతున్నాడు. ఇంకా ఏం, అడ్డం తిరగదు గదా, భోజనం విషయంలో? ఇంకా ఏం జరుగుతుంది? సురక్షితంగా ఇక్కడికి చేరుకున్నాం. కాసేపట్లో భోజనాలు ఏర్పాటు చేస్తారు. 'ఇక తినేయడమే' అనుకున్నాడు.

అయిదు నిముషాల తర్వాత సుబ్బారావుకి అతని కొలీగ్సు మరిద్దరికి ఆఫీసర్ దగ్గర్నించి కబురొచ్చింది. అందరూ ఆయన దగ్గరి కెళ్ళారు.

'మీకు పని చెపుతున్నానని ఏమీ అనుకోకండోయ్! మా బంధువులబ్బాయిల్ని వడ్డించడానికి రమ్మన్నాను. వాళ్ళింత వరకు రాలేదు... అవతల అందరూ వచ్చి కూర్చున్నారు. మరి, మీరు ఏమీ అనుకోకపోతే...'

'అబ్బె! అదేం లేదుసార్! మేంవడ్డిస్తాం!' అన్నాడు ఒకతను.

సుబ్బారావు వాళ్ళతోపాటు వడ్డన ప్రారంభించాడు, కాదనలేక. ఆఫీసరు గదా.

"హాయిగా కూర్చొని తిందామనొస్తే, ఇదేం పని?' అనుకున్నాడు మనసులో బాధగా."

రెండు మూడు బంతులు లేచేసరికి

# భో జ న ం

తొమ్మిదయింది. సుబ్బారావు బాగా అలిసి పొయ్యాడు. చేతులు లాగుతున్నాయి.

చివరకు భోజనానికి కూర్చున్నాడు తన కోలీగ్సుతోపాటు. సుబ్బారావు ముద నోటో పెట్టుకుంటుండగా చిన్న కలకలం బయలు దేరింది. అందరూ భో జ నా ల మీం చి


## మీ పాపయొక్క సున్నితంగావుండే రీతిని కాపాడుకునే తీరు




మీపాప అందరి పాపల్లాంటిది కాదు మరి—అందుకే ఏదో ఒక పౌడర్ కాకుండా, ఓ ప్రత్యేకమైన పౌడర్ కావాలి-అదే జాన్సన్స్ బేబీ పౌడర్.

మీ పాపయొక్క జాలువార మొగ్గలాంటి మృదువైన వళ్ళంటే మీకు మహా ముద్దు—వంటిపైన ఏ చిన్న కణం పడ్డా అసౌకర్యమే. తేమ గనక వంటిపై పేరుకుంటే మృదువైన ఆ ఒళ్ళు ఒరుసుకుంటుంది, చిరచిరలాడుతుంది.

సున్నితమైన ఆ లక్షణాలకి అనుగుణమై అద్భుతమైనది, జాన్సన్స్ బేబీ పౌడర్. అది మరీ ప్రత్యేకంగా స్వచ్ఛంగా, మృదువుగా, మెత్తగా వుండేలా తయారు చేయబడింది. జాన్సన్స్ బేబీ పౌడర్‌లో మరింతగాగల తడిని పోగొట్టే లక్షణం వలన, ఆ తడిదనం పోతుంది. దాంతో పాపకు అనువైన అనురాగం అందుతుంది. ఇంతకీ మీ పాపకి మీ స్పర్శే లోకం. జాన్సన్స్ బేబీ పౌడర్ మీ పాపకు చర్మి మార్చే సమయంలో మృదువుగా పొడిగా ఉంచుతుంది—స్నానం చేసిన తర్వాత హాయిగా, కులాసాగా అట్టే వెడుతుంది. అది అనురాగంలాంటిది. మీరు చెంతనే వున్నట్టనిపిస్తుంది ఎప్పుడూ—నిజానికి మీరక్కడ లేకపోయినా సరే.

శిశు సంరక్షణపై చిన్న పుస్తకం ఉచితం. ఇది ఇంగ్లీషులోనే లభిస్తుంది. దీనికోసం కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్, జాన్సన్స్ & జాన్సన్స్ లిమిటెడ్, 30, ఫోర్జెట్ స్ట్రీట్, బొంబాయి 400 036, వారికి రాయండి.

**జాన్సన్స్*** బేబీ పౌడర్ చల్లగా పొడిగా సౌకర్యంగా

*Trade Mark © J & J 77

లింటాస్-J& J.9-203 T

కంగారుగా లేచారు. సుబ్బారావు కూడా లేచాడు. కారణం! ఆఫీసర్‌గారికి చిన్న రకం గుండెపోటు వచ్చింది. రెండు రోజుల్నుంచి ఏ శాంతి లేకపోవడం మూలంగా. కాస్త నీరసంగా వున్నారు తప్పించి మరేం ప్రమాదం లేదు అని ఓ గంట తర్వాత వార్త తెలిసింది. అప్పటి వరకు సుబ్బారావు కూడా అన్నతిబయటే వున్నాడు. అతన్నూ, అతని కొలీగ్స్ భోజనం చెయ్యలేదని వేరే చెప్పనవసరంలేదు.

*　　*　　*

'ఇదోయ్ నా కథ! కడుపు నిండా తినడానికి నోచుకోలేదు. ఏడొందలు సంపాయిస్తున్నాను. ఏంలాభం? ఇంట్లో జనాభాతో ఎవరికీ తృప్తిగా భోజనం లేదు. ఒక కూరకంటే ఎక్కువ వండుకొని ఏం తినగాం ఈ రోజుల్లో. ఏదో కాస్త పచ్చడి తోనో, హడావుడిగ చేసిన కూరతోనో నాలుగు మెతుకులు తినడమే తప్ప, తృప్తిగా భోజనం చేసిన రోజే లేదు. డబ్బు పోతే పోయింది, ఇంట్లోనే ఏదైనా శుభ్రంగా వండించుకొని అందరం తృప్తిగా తిందామనుకుంటే- చేతిలో పైసా వుండదు. పైసా వున్నప్పుడు ఏవేవో ఖర్చులు. నన్ను ఎవరన్నా భోజనానికి పిలిస్తే, అది వాళ్ళకే కీడు. జరుగుతోంది. హోటల్లో డిన్నర్‌కి నేమా మా స్నేహితుడూ స్కూటర్ మీద వెళుతూ క్రింద పడ్డాం. మొన్ననేమో మా ఆఫీసర్ గారికి గుండెపోటు లాంటిది వచ్చింది. ఇప్పుడెవరైనా భోజనానికి పిలిచినా, వెళ్ళడానికి ముందు నేను భయపడుతున్నాను — వాళ్ళకి ఏదైనాకీడు జరుగుతుందేమోనని' సుబ్బారావు అన్నాడు.

అతని చిన్ననాటి మిత్రుడు శివరావు వింటూ కూర్చున్నాడు. ఇలాంటి విషయాలు శివరావుకు తప్ప మరెవరికీ చెప్పడు సుబ్బారావు. శివరావు మొన్ననే ట్రాన్స్‌ఫర్ మీద వచ్చాడు.

'ఇప్పుడు ఇంకొకటికూడా అనిపిస్తోంది. రేపు పండక్కో, పబ్బానికో ఇంట్లో కాస్త ఘనంగా భోజనం ఏర్పాట్లు చేసుకుందామనుకున్నా కూడా, ఏం జరగరానిది జరుగుతుందో అన్న బెంగ పట్టుకుంది. పోయిన జన్మలోనో ఈ జన్మలోనో ఏవడి నోటి దగ్గరి కూటినో, తెలిసో తెలియకో లాగేసుంటాను' సుబ్బారావు బాధగా అన్నాడు.

'నువ్వొట్టి సెంటిమెంటల్ ఫూల్‌విరా!' ఒక్కోసారి నేనూ అంతేననుకో. ప్రతి విషయాన్ని అలా సీరియస్‌గా తీసుకొని బాధపడిపోకు. విపరీతంగా ఆలోచించకు. ఏవేవిటో అనవసరంగా ఊహించుకొని అనవసరంగా ఆందోళన పడిపోతావు' శివరావు అన్నాడు.

సుబ్బారావు మౌనంగా వున్నాడు.

నీ డబ్బుతో కూడా నువు తృప్తిగా భోంచెయ్యలేకపోతున్నావు. అటువంటి సందర్భాలు చాలా వున్నాయని చెప్పావు. ఈ విషయంలో ఏదో శని పట్టుకొని వున్నట్టుంది. నాకు తెలిసిన సిద్ధాంతి ఒకాయన ఈవూళ్ళోనే వున్నాడు. అదివారం నాడు నువ్వూ, మీ ఆవిడా మా ఇంటికిరండి. ఆయన దగ్గిర కెళదాం, మీ గురించి ఆయనతో చెప్తాను, ఏదైనా శాంతి చెయ్యవలసి వుంటుందేమో, చేద్దువుగాని' అన్నాడు శివరావు.

*　　*　　*

సుబ్బారావు, సీత ఆదివారం నాడు సాయంత్రం శివరావు ఇంటికి బయలు దేరారు. శివరావు అతని భార్యా ఇద్దర్నీ సాదరంగా ఇంట్లోకి తీసుకెళ్ళారు. కొంత సేపటికి శివరావు అన్నాడు 'సిద్ధాంతిగారు వూళ్ళో లేరట. మీరు ముందే చెబుదామనుకున్నాగానీ, వీలులేక పోయింది' అన్నాడు. కాసేపు కబుర్లు చెప్పుకున్నారు.

'ఇలాగూ భోజనం వేళయింది- భో. చేసి వెళ్ళండి' అంది శివరావు భార్య.

'అబ్బె! వద్దండి' ఇద్దరూ మొహమాట పడ్డారు.

'పెద్దగా వంటలు ఏంచెయ్యలేదు లెండి. మాకోసం వండుకున్నదే! సర్దుకుందాం' అన్నాడు శివరావు, సీతతో మాట్లాడుతున్నట్టుగా.

భోజనాలకు కూర్చున్నారు. అక్కడ వంటకాలు చూసి సుబ్బారావుకి నోటమాట రాలేదు. రెండు రకాల స్వీట్లు, నాలుగు రకాల కూరలు, పప్పు, మంచి నెయ్యి, అరటికాయ బజ్జీలు...ఇంకా...ఇంకా...

సుబ్బారావు మరి వాటివంక చూడలేకపోయ్యాడు. తలెత్తి శివరావు వంక చూసాడు. అతను నవ్వుతున్నాడు. 'సిద్ధాంతి విషయం' అంతా అబద్ధం అన్నట్టుగా వుందతని నవ్వు. సుబ్బారావు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి-మిత్రుడ్ని చూసి.

'తినరా! తిండి విషయంలో మొహమాట పడకూడదు. తినాలని అనిపించినప్పుడు తినేయడమే, ఎన్ని బాదరబందీలున్నా. ఎన్నిచేసినా ఈ పొట్టకోసమే కదా!' అన్నాడు శివరావు.

సుబ్బారావు ఎంతో కృతజ్ఞతగా శివరావు వంక చూసాడు.

భోజనాలు నిర్విఘ్నంగా జరిగాయని చెప్పాలి. లేకపోతే ఎవరికైనా అనుమానం రావచ్చు.

